గంజాయి నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి : సీపీ

సుబేదారి, జూలై 11 : యువత గంజాయి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో గంజాయి నియంత్రణపై సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో గంజాయి రవాణా, అమ్మకాలు, వినియోగించే ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి స్మగ్లర్లపై నిఘా పెట్టాలన్నారు. గంజాయి నియంత్రణలో నార్కోటిక్ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్‌రెడ్డి, తిరుపతి, భీమ్‌శర్మ, డేవిడ్‌రాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పోటీలు

జఫర్‌గడ్, జూలై 11 : జఫర్‌గడ్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ పోటీలను మండల స్థాయిలో గురువారం నిర్వహించారు. నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు మండలంలోని ఆయా పాఠశాలలకు చెందిన 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. గెలుపొందిన కూనూరు, తిమ్మంపేట పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జఫర్‌గడ్, హిమ్మత్‌నగర్ హెచ్ఎంలు పద్మ, మంగు జయ ప్రకాశ్, సీఆర్‌పీలు పుట్ట స్వామి, ఎంజబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి..

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 11 : నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్‌లో చేరినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీశ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభిస్తానని తెలిపారు. అభివృద్ధి పనులపై బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల దవాఖాన ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని మంజూరి చేయాలని, ఆర్టీసీ ఆధీనంలో ఉన్న స్థలాన్ని దీనికి కేటాయించాలని కోరినట్లు చెప్పారు. అలాగే, వివిధ శాఖలకు సంబంధించిన 15 కార్యాలయాలను గుర్తించామని, అన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. సాగు నీటి కోసం నియోజకవర్గ కేంద్రం నుంచి పాలకుర్తి నియోజకవర్గం వరకు ప్రధాన కాలువ లైనింగ్‌తోపాటు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ ప్రధాన రోడ్ల అభివృద్ధి, చిల్పూర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. కాగా, ప్రధాని మోడీ ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీ లేదని కడియం శ్రీహరి విమర్శించారు. అనేక హామీలు ఇచ్చిన బీజేపీ వాటిని నెరవేర్చడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. రాముని పేరుతో రాజకీయం చేసే బీజేపీ ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, చింత ఎల్లయ్య, రజాక్ యాదవ్, గుర్రం రాజు, జీడి రమేశ్, సింగపురం వెంకటయ్య, పోగుల సారంగపాణి, నగరబోయిన యాదగిరి, శ్రీరాములు, నీల శ్రీధర్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం అధ్యక్షుడు పొన్న ఉపేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మధార్, నాయకులు పొన్న శ్రీనివాస్, పొన్న రవి, పొన్న సత్యనారాయణ, మధు, రమేశ్, రాజశేఖర్, రవి, చందు, గౌతం, శ్రీను, భిక్షపతి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రావు

జనగామ, జూలై 11 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన సీపీఎస్ రద్దు, డీఏ బకాయిల చెల్లింపు, నూతన పీఆర్‌సీ అమలు కోసం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. సంఘం సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సమస్యలపై మాట్లాడారు. ఇప్పటికే బకాయి పడిన ఐదు విడుతల కరువు భత్యాన్ని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సుధీర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బీ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS

★I, **MATTA SRUJANA REDDY, W/o. MATTA KARTHEEK REDDY,** R/o. H.No. 5-10-31, Kishanpura, Hanumakonda Dist., T.S., Have Changed My Name & Address as **MATTA SRUJANA, W/o. MATTA KARTHEEK REDDY,** R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanumakonda Dist., T.S., NTW-7704

VEHICLES FOR SALE

★TS03UB-5476 Akunuri Ashok TATA BOLT-P 2016, Auction Date: 13-07-2024, Venue:-Shriram Automall India Ltd., Warangal. Cont : Shriram Transport Finance Co. Ltd., H.No :4-316,4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell : 9704123166, 9989766426. NTW-14482

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రఘునాథపల్లి : పల్లాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

జనగామ రూరల్ : ఎమ్మెల్యే పల్లాకు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

- క్యాంపు ఆఫీసు ఆవరణలో మొక్కలు నాటిన రాజేశ్వర్‌రెడ్డి
- దవాఖానల్లో పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు
- గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి శ్రేణుల సంబురాలు

పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ : దవాఖానలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్

జనగామ, జూలై 11 (నమస్తే తెలంగాణ) : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం పెద్దఎత్తున శ్రేణులు తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి, శాలువాలు కప్పి, కేక్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందుకు బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేసి, పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఎండీ మాజీద్, సుల్తాన్ గోవింద్ రెడ్డి, సొడ మహేశ్, రఘుతాకూర్, శివ రాజ్, ఫయాజ్, రాజు, తుంగ సతీశ్ జిల్లా మెడికల్ కాలేజీ జనరల్ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు బండ పద్మ, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పేర్ని స్వరూప, అనిత, దయాకర్, తాళ్ల సురేశ్‌రెడ్డి, వాంకుడోత్ అనిత, సుధా సుగుణాకర్ రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మసి యొద్దీన్, నాయకులు బండ యాదగిరి రెడ్డి, మల్లిగారి రాజు, గుర్రం నాగరాజు, ఉల్లెంగుల దిలీప్, తిప్పారపు విజయ్, జాయ శ్రీశైలం, ధర్మపురి శ్రీనివాస్, మాజీద్, రావెల రవి, అన్వర్, సెవెల్లి మధు, ఉల్లెంగు ఠాక్రే, గంగాభవాని, హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండీ యాకూబ్ పాషా, వంచ మనోహర్‌రెడ్డి, జార్జ్‌రెడ్డి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

జనగామ రూరల్/రఘునాథపల్లి : క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లాకు స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.. చంపక్ హిల్స్‌లోని అతిథి గురుకులంలో టీఎంఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మండల పార్టీ అధ్యక్షుడు బైరగోని యాదగిరి గౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, నాయకులు మూల రవి, చినబోయిన రాజు, కొండ బోయిన రాజు యాదవ్, బాలగాని నితిన్, సంకటి ఎల్లయ్య, రమేశ్, బండ రాములు, పాషా, యాకన్న, సిద్దులు పాల్గొన్నారు. అలాగే, రఘునాథపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మండల నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రభాకర్, జిల్లా యువజన నాయకులు గూడ కిరణ్, నాయకులు శివరాత్రి రాజు, గైని శ్రీనివాస్, రంగు రాంబాబు, రఘు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : నియోజకవర్గ కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్, పసునూరి మహేందర్‌రెడ్డి, చల్లా చందర్‌రెడ్డి, కడారి శంకర్, కుంభం కుమార్, గట్టు శ్రీనివాస్, మాతంగి దేవయ్య, మారపల్లి ప్రసాద్, గుండె రంజిత్, ఒగ్గు రాజు, గుర్రం ఏసుబాబు, గుండె మల్లేశ్, గాదే రాజు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, నాయకులు వంగ రామరాజు, భూస యాదయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, సాయిల్ల రాజు, పాండ్యాల రాజు, మహిపాల్, మాటూరి రమేశ్, ఉప్పలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని కేక్‌కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణం రాజు, మాజీ వైస్ఎంపీపీ అనిల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వేముల స్వప్నాసాగర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, షబ్బీర్, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, స్వామి, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, ఆజీం, సిద్దిరాంరెడ్డి, వేణుగోపాల్, నర్సిరెడ్డి, అనిల్, గోవర్ధన్‌రెడ్డి, ముశిని రాజు, ఉపేందర్, వినోద్, మధుప్రసాద్, బాల చందర్, హరిప్రసాద్, జావీద్, మద్ది కుంట రాధ పాల్గొన్నారు. అంతకు ముందు వీఎస్సార్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో మాజీ సర్పంచ్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

చిల్పూరులో పూజలు

చిల్పూరు : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో జనగామ బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, చిల్పూరు మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, నాయకులు తాళ్లపెల్లి జగన్నాథం, మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, నారగోని రాజు, రాజన్‌బాబు, కాంత్రి, స్వా మి, వెంకటేశ్వర్లు, శ్రీను, రాములు, శ్రీధర్, రాజేశ్, రాకేశ్, రావణ్, రాములు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

తరిగొప్పుల : మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు : ఆలయం దిగువన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పశువుల అపహరణ

రఘునాథపల్లి, జూలై 11 : మండలంలోని వెంకటాయపాలెం టోల్ హైవేపై బుధవారం తెల్లవారు జామున గుర్తుతెలియన వ్యక్తులు పశువులను అపహరించారు. మండలంలోని కోమాల్ల గ్రామానికి చెందిన మంద రాములుకు టోల్ గేట్ వద్ద వ్యవసాయ భూమి ఉంది. సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని తన పశువులను రహదారికి ఆనుకొని ఉన్న తన పశువుల కొట్టంలో కట్టిసి గేటుకు తాళం వేసి గ్రామానికి వెళ్లాడు. ఉదయం రాములు వెళ్లి చూడగా ఆవు, లేగదూడ, కోడె కనబడలేదు. గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి పశువులను అపహరించినట్లు రైతు గుర్తించాడు. గతంలో కూడా వెంకటాయపాలెం, రఘునాథపల్లి, కోమాల్ల గ్రామాల్లో సుమారు 25 మోటర్లకు సంబంధించిన కేబుల్‌ను దొంగలు కట్ చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ మూడు గ్రామాలు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ దుండగులు కేబుల్ కట్ చేసుకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఈ సంఘటనలు జరిగి నెల గడువక ముందే జాతీయ రోడ్డుపై టోల్ గేట్ వద్ద పశువులు అపహరించారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళ్లల్లో గస్తీ పెంచి దొంగతనాలు జరుగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

సమ్మయ్యను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

గడ్డం సమ్మయ్యకు సన్మానం

దేవరుప్పుల, జూలై 11 : పద్మశ్రీ పురస్కార గ్రహీత గడ్డం సమ్మయ్యను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి సన్మానించారు. హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డికి ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పద్మశ్రీ పురస్కారాలు అందుకున్న గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమలాల్, వేలు ఆనందచారీలను సన్మానించారు.

బీసీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన గుడి వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, జూలై 11 : బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షమ భవన్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట నాయకులు లొక్కుంట్ల ప్రవీణ్, వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

జనాభా నియంత్రణ సామాజిక బాధ్యత

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గోపాల్‌రావును ప్రశంసాపత్రంతో సన్మానిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జూలై 11(నమస్తే తెలంగాణ) : జనాభా నియంత్రణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్రధానంగా క్షేత్ర స్థాయిలో ఆశలు, ఏఎన్ఎంలు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతపై విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా పాటించి జనాభా పెరగకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టిన వైద్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అనంతరం కుటుంబ నియంత్రణ కోసం విశేష సేవలందించిన జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ శ్రీదేవి, వైద్యాధికారులు రవి రాథోడ్, విష్ణు, సామాజిక ఆదర్శ అధికారి రహమాన్, నీలిమ, సురేశ్, వెంకన్నను కలెక్టర్ సత్కరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్, కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ కరుణాకర్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, డాక్టర్ అశోక్ కుమార్, భాస్కర్, శ్రీతేజ, మౌనిక, రహమాన్, రఫిక్, జయపాల్ రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పనిచేసిన శ్రీనివాస్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, జూలై 11 : కడవెండిని అభివృద్ధి చేయమడమే కాక, రాజకీయాలకతీతంగా పనిచేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన అస్నాల శ్రీనివాస్ చిరస్మరణీయుడని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. కడవెండి మాజీ సర్పంచ్ అస్నాల శ్రీనివాస్ ఆరో వర్ధంతిని గురువారం నిర్వహించగా, ఎర్రబెల్లి హాజరై ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ శ్రీనివాస్ తనకు రాజకీయంగా అత్యంత సన్నిహితుడన్నారు. కడవెండిలో తనకు మెజార్టీ రావడానికి తీవ్రంగా కృషి చేశాడన్నారు. అనంతరం శ్రీనివాస్ తల్లి ఆగమ్మ, భార్య అనితతో మాట్లాడారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందర రాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, కొల్లూరు సోమయ్య, సుడిగెల హనుమంతు, నక్క రమేశ్, జోగు సోమనర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి, వంగ అర్జున్, గడ్డం రాజు, బిల్లా యాదవరెడ్డి, చింత సోమయ్య, గ్రామ నాయకులు ఉడుత కుమార్, సులుగురి మహేశ్, రఫేల్‌రెడ్డి, ధరగాని రాములు, పెద్ది రవీందర్, భాషిపాక రాములు, అంజయ్య, చెన్నూరు నర్సింగరావు, మహ్మద్ మజర్, కోల యాదగిరి, యూత్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, గాదరి శ్రీకాంత్, జోగు ప్రదీప్, ఉప్పుల సామ్రాట్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో జేడీ తనిఖీ

స్కూల్ లో మాట్లాడుతున్న జేడీ సరోజనీదేవి

జఫర్‌గడ్, జూలై 11 : మండలంలోని మోడల్ స్కూల్‌ను మోడల్ స్కూల్స్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ సరోజనీ దేవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రారంభానికి ముందే చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్లు పరిశీలించారు. 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికల రిజిష్టర్‌ను పరిశీలించారు. పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ పంపిణీ, మధ్యాహ్న భోజనం తీరుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల నిర్వహణపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి మంజరి, ప్రిన్సిపాల్ డీ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్యాటక పనుల్లో వేగం పెంచాలి

- గ్రామ సభల ద్వారానే డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక
- సమీక్షలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్, జూలై 11: బమ్మెర పోతన పర్యాటక పనుల్లో వేగం పెంచాలని, రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బమ్మెరలోని పోతన స్మృతి వనం వద్ద కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి పోతన పర్యాటక పనులపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బమ్మెర పోతన పర్యాటక పనులు ఇప్పటికే 80 శాతం పూర్తయ్యాయన్నారు. పెండింగ్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే 22 అడుగుల పోతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మహాకవి పోతన పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం తన అదృష్టమన్నారు. పాలకుర్తి దేవరుప్పుల కొడకండ్ల మండలాల్లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపికలో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గ్రామ సభల ద్వారానే డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. వర్షకాలంలో దెబ్బతిన్న రహదారులను గుర్తించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పోతన స్మృతి వనం ప్రాంగణలో ఎమ్మెల్యే కలెక్టర్, అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. సమావేశంలో ఆర్‌డీవో